ప్రజాశక్తి

శనివారం 23 ఆగస్టు 2025 | 8 పేజీలు





ప్రకాశం | బాపట్ల

మార్కాపురం జిల్లాపై

ఏకాభిప్రాయమే.!



- మళ్లీ అభిప్రాయాలంటే అనేక సమస్యలు ముందుకు..
- ఈ నెల 30న మంత్రుల బృందం జిల్లాలో పర్యటన

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మార్కాపురం జిల్లాపై ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు, విశ్లేషకుల నుంచి ఏకాభిప్రాయం ఉంది. దానిపై రెండో అభిప్రాయమే లేదు. అదేవిధంగా కందుకూరు, అద్దంకి నియోజకవర్గాలను ప్రకాశం జిల్లాలో విలీనం చేయడం. ఇందులో ఎక్కడా ఎవరికీ ఎలాంటి వేరే అభిప్రాయాల్లేవు. తెలుగుదేశం పార్టీ కూడా ఎన్నికల్లో దీనిపై స్పష్టమైన హామీ ఇచ్చింది. గత ప్రభుత్వ హయాంలో జిల్లాల ఏర్పాటు సమగ్రంగా లేదని చేపట్టిన ఆందోళనల్లోనూ అన్ని రాజకీయ పార్టీలు ఒకే వేదికపైకి వచ్చి పోరాటం కూడా నిర్వహించిన సంగతి తెలిసిందే. అప్పట్లో వైసిపి నేతలు కూడా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రభుత్వానికి లేఖలు పంపారు. ఇప్పుడు కింకర్తవ్యం ఇచ్చిన హామీని అమలుచేయడమే.. అయితే ఏడాది దాటినా కూటమి ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. ఇప్పుడు మళ్లీ మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ నుంచి మంత్రులు అన్ని జిల్లాలూ తిరిగి కొత్త జిల్లాల పేర్లు మార్పులు, మండలాల విలీనం వంటి ఎజెండాను తీసుకున్నారు. ఇప్పుడు మంత్రులు ఈ అంశంపై జిల్లాల్లో పర్యటిస్తే కొత్త సమస్యలు తెరపైకి రావడం తప్ప ఉపయోగం లేదనే చర్చ సాగుతోంది. కమిటీలు కాలయాపనకు తప్ప మరొకటి కాదనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. వాస్తవానికి మార్కాపురం జిల్లా విషయంలో ఇంకో అభిప్రాయమే లేదు. తెలుగుదేశం పార్టీ ▶ 3లో



బాధితులతో మాట్లాడుతున్న ఎస్ఐ మహేష్

దోర్నాలలో హగ్ యాప్ భారీ స్కాం

▶ మెయిన్ 6లో

'స్త్రీ శక్తి'తో మహిళల్లో సంతోషం

▶ 3లో

సిగ్గుగా లేదా.?

- మీ నిర్లక్ష్యం వల్ల జిల్లాకు చెడ్డపేరు
- పద్ధతి మార్చకోకపోతే సరెండర్ చేస్తా..
- వైద్యశాఖ ఉన్నతాధికారులపై కలెక్టర్ అన్సారియా ఆగ్రహం



వైద్యాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్‌తమీమ్‌అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

'పై నుంచి పట్టించుకునే వారు లేరు.... కింద స్థాయిలో పనిచేసే వారు లేరు అన్నట్లుగా ఉంది పరిస్థితి. మీ నిర్లక్ష్యం వల్ల జిల్లాకు చెడ్డ పేరు వస్తుంది. సిగ్గుగా లేదా..?. ఉన్నత స్థాయిలో ఉన్న మీరు క్షేత్రస్థాయి పరిస్థితిని పర్యవేక్షించకుండా ఏమి చేస్తున్నట్లు?. పద్ధతి మార్చుకోకపోతే ప్రభుత్వానికి మిమ్మల్ని సరెండర్ చేస్తా..' అని వైద్య శాఖ ఉన్నతాధికారులను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా హెచ్చరించారు. వైద్యశాఖలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులతో శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఒంగోలు, మార్కాపురం జిజిహెచ్, మాతాశిశు ఆసుపత్రితో పాటు జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలోని మౌలిక సదుపాయాలు, అందుబాటులో ఉన్న వైద్య సిబ్బంది - ఖాళీలు, వైద్య సంబంధ భవన నిర్మాణాలపై కలెక్టర్ సమీక్షించారు.

డెలివరీ, సీజనల్ వ్యాధులు, మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాల కేసుల నమోదు తదితర వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఆయా కేసుల చికిత్సకు అవసరమైన మందులను పూర్తి స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉంచడంతో పాటు ప్రైవేటు ఆసుపత్రులలో వైరల్ జ్వరాల కేసులు నమోదయితే ఆ వివరాలను ప్రభుత్వ యంత్రాంగం దష్టికి ఖచ్చితంగా తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వైరల్ జ్వరాలను గుర్తించడంలో క్షేత్రస్థాయిలో ఆశాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆమె స్పష్టం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గాడిలో పడుతున్నాయని, సెకండరీ లెవెల్ ఆస్పత్రులలో నిర్లక్ష్యం కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మీ పరిధిలోని ▶ 3లో

కౌన్సిల్ ఉన్నట్లా..? ఊడినట్లా..?

మార్కాపురంలో పట్టణంలో పేరుకుపోయిన సమస్యలు • అయోమయంలో కౌన్సిలర్లు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీలో గందరగోళం నెలకొంది. మున్సిపల్ పాలకవర్గం ఉన్నట్టా... ఊడినట్టా అనే చర్చ జరుగుతోంది. మున్సిపల్ చట్ట ప్రకారం ప్రతి నెలా కౌన్సిల్ సాధారణ సమావేశం జరగాలి. అనివార్య కారణాలతో నెలనెలా సమావేశం జరగని పక్షంలో మూడు నెలల కాల పరిధిలో ఖచ్చితంగా ఒకసారి సర్వసభ్య సమావేశం జరగాల్సి ఉంది. ఈ ఏడాది ఏప్రిల్ 30 తరువాత కౌన్సిల్ సాధారణ సమావేశం నేటికీ జరగలేదు. మూడు నెలలు దాటి నాలుగో నెల కూడా ముగింపునకు వచ్చినా కౌన్సిల్ సమావేశం జరగకపోవడం ఆశ్చర్యంగా ఉంది. ఈ లెక్కన కౌన్సిల్ ఉన్నట్టా... లేనట్టా అనే చర్చకు దారితీసింది. మార్కాపురం మున్సిపాలిటీకి గతంలో జరిగిన ఎన్నికల సమయంలో 30 వార్డుల్లో వైసిపి గెలుపొందింది. కేవలం ఐదు వార్డులను మాత్రమే టిడిపి దక్కించుకుంది. మున్సిపల్ చైర్మన్ పీఠం వైసిపి వశమైంది. చైర్మన్‌గా చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, వైస్ చైర్మన్‌లుగా షేక్ ఇస్మాయిల్, సిహెచ్ అంజమ్మ కొనసాగారు. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి అధికారాన్ని కోల్పోయింది. రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలో వచ్చింది. ఆ తరువాత రాజకీయ మార్పులు జరిగాయి. వైసిపికి చెందిన 12 మంది కౌన్సిలర్లు అధికార టిడిపిలో చేరిపోయారు. అప్పటికీ వైసిపి బలంగానే ఉంది. చిర్లంచెర్లపై అవిశ్వాసంతో నెగ్గి మార్కాపురం మున్సిపల్ పీఠాన్ని టిడిపి దక్కించుకోవాలనుకుంది. టిడిపి తరపున మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా 26వ వార్డు కౌన్సిలర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న వక్కలగడ్డ రమ్యస్వాతి తెరపైకి వచ్చారు. అవిశ్వాసానికి వైసిపి నుంచి టిడిపిలో చేరిన 12 మందితో పాటు వైసిపిలో ఉన్న మరో ఏడుగురు చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణపై అవిశ్వాసానికి సంతకాలతో మద్దతు తెలిపారు. దీంతో గత జూన్ 11వ తేదీన అవిశ్వాసం కోసం ప్రత్యేక సమావేశం జరిగింది. ఆ సమావేశంలో టిడిపి ప్రవేశ పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. చైర్మన్ చిర్లంచెర్ల పదవిని కోల్పోయినంత పనైంది. సాధారణ సమావేశాలకు



మార్కాపురం మున్సిపల్ కార్యాలయం

అవిశ్వాసం కోసం జరిగిన ప్రత్యేక సమావేశం లెక్కకు రాదని తెలిసింది. సాధారణ లేదా అత్యవసర సమావేశాల్లో మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలపై చర్చ జరగాలి. సమస్యల పరిష్కారానికి కౌన్సిల్ నిర్ణయాలు తీసుకోవాలి. అవిశ్వాసం కోసం నిర్వహించిన ప్రత్యేక సమావేశం పరిగణలోకి తీసుకోకూడదనేది మున్సిపల్ యాక్ట్‌లో ఉంది. అవిశ్వాసం నెగ్గిన తరువాత మున్సిపల్ చైర్మన్ పదవి ఖాళీగా ఉంది. ఆ పదవి భర్తీ చేయాలని కోరుతూ ప్రభుత్వం జీవో విడుదల చేయాలి. దాని ప్రకారం ఎన్నికల సంఘం మరోసారి చైర్మన్ ఎన్నిక కోసం నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంది. ఇక్కడి చైర్మన్ పదవి ఓసి జనరల్ కావడంతో కౌన్సిలర్లలో ఎవ్వరైనా చైర్మన్‌గా పోటీ పడవచ్చు. పోటీ చేసిన వారిలో ఒక్క ఓటు లేదా ఆ పైన మెజార్టీ పొందిన వారిని చైర్మన్‌గా ప్రకటిస్తారు. ఈ తంతు జరగాలంటే సమయం పడుతుంది. అప్పటి వరకు మున్సిపాలిటీలో కొన్ని నిర్ణయాలు తీసుకోవాలంటే కౌన్సిల్ తీర్మానాలు అవసరం. చైర్మన్ ఎన్నిక జరిగేంత వరకు వైస్ చైర్మన్‌లలో ఎవరో ఒకరికి ఇన్‌చార్జి చైర్మన్‌గా ఇవ్వాలి. కానీ ఇక్కడ ఆ విధంగా జరగలేదు. ఈ కారణంగా మూడున్నర నెలలుగా సాధారణ సమావేశాలు జరగకపోవడంతో సమస్యలు తిష్టవేశాయి. కౌన్సిలర్లు కూడా ఎవరి పనుల్లో వారు నిమగ్నమయ్యారు. వార్డుల్లో నీటి సమస్య, విద్యుత్ లైట్ల సమస్య, పారిశుధ్య సమస్య ప్రధానంగా ఉంది. కౌన్సిల్‌లో నిర్ణయాలు జరగక... అభివృద్ధి పనులు సైతం కుంటుపడ్డాయి. కౌన్సిల్ ఉన్నట్టా... లేనట్టా అనే మీమాంసలో ప్రజలు పడ్డారు.

బ్యాంకు ఖాతాతో మున్సిపల్ ఒప్పంద కార్మికులకు ప్రయోజనాలు

ప్రజాశక్తి-గిద్దలూరు



కమిషనర్ ఇవి రమణబాబుకు బ్యాంకు ఖాతా కిట్ అందిస్తున్న బ్యాంకు ప్రతినిధులు

యాక్సిస్ బ్యాంకు ఖాతాతో మున్సిపల్ ఒప్పంద కార్మికులకు అనేక లాభాలు ఉన్నాయని మున్సిపల్ కమిషనర్ ఇవి రమణబాబు అన్నారు. శుక్రవారం ఆయన మున్సిపల్ ఒప్పంద కార్మికులతో మాట్లాడుతూ యాక్సిస్ బ్యాంకు ఒప్పంద కార్మికులకు అన్ని విధాలుగా సేవలు అందించేలా రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుందని అన్నారు. అలాగే ఒప్పంద కార్మికులకు అందించే బ్యాంకు ఖాతాతో కార్మికుడికి ఏదైనా ప్రమాదం వలన మరణిస్తే నామినీకి రూ.20 లక్షల పరిహారం, ప్రమాదం వలన శాశ్వత అంగ వైకల్యం ఏర్పడితే కార్మికుడికి రూ.20 లక్షల పరిహారం, ప్రమాదం వలన తాత్కాలిక వైకల్యం ఏర్పడితే కార్మికుడికి 75 శాతం పరిహారం, ప్రమాదం వలన మరణం సంభవించిన కార్మికుడి పిల్లలు చదువుకుంటుంటే ఆ కుటుంబంలోని ఇద్దరు పిల్లలకు ఒక్కరికి రూ.4 లక్షల చొప్పున 8 లక్షలు అందిస్తారని, కార్మికుడు 60 సంవత్సరాలలోపు సహజ మరణం పొందితే రూ.2 లక్షల పరిహారం, కార్మికుడు విమాన ప్రమాదంలో మరణిస్తే రూ.1కోటి రూపాయల పరిహారం బ్యాంకు అందిస్తుందని అన్నారు. ప్రభుత్వ సహకారంతో ఇన్ని సదుపాయాలు కల్పిస్తుంది కాబట్టి తాను కూడా యాక్సిస్ బ్యాంకు ఖాతా ప్రారంభించానని, కార్మికులందరూ కూడా యాక్సిస్ బ్యాంకు ఖాతాను ప్రారంభించాలని ఆయన కోరారు.

అనుమతి లేని పత్రాల కారణంగా విత్తనాల అమ్మకాలు నిలుపుదల

ప్రజావక్తి-పుల్లలచెరువు

పుల్లలచెరువు మండలంలోని ఇన్వెక్టా అగ్రిటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు శుక్రవారం అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా అనుమతి లేని పత్రాలు, స్టాక్ రిజిస్టర్‌లను సక్రమంగా నిర్వహించినందుకు గాను మొత్తం 252.27 క్వింటాల మొక్కజొన్న, కంది విత్తనాలను రూ.84 లక్షల 20 వేల 150 విలువ చేసే విత్తనాల అమ్మకాలు నిలుపుదల చేసినట్టు వ్యవసాయ అధికారి, క్వాలిటీ కంట్రోల్ ఇన్‌స్పెక్టర్ డి జవహర్‌లాల్ నాయక్ తెలిపారు. ఈ తనిఖీల్లో డిసిటిఓ బి రామారావు, విజిలెన్స్ సీఐలు ఎన్ రాఘవరావు, సిహెచ్ రవిబాబు, విజిలెన్స్ ఏవో శివనాగ ప్రసాద్, సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ .వెంకటరమణ, హెడ్ కానిస్టేబుల్ డి రవికుమార్, పుల్లలచెరువు మండల వ్యవసాయ అధికారి వి గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒంగోలులో జరుగుతున్న సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అనేక మంది కమ్యూనిస్టులు ప్రాణాలు వదిలారన్నారు. పేద ప్రజలకు భూములు పంపిణీ చేయడంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకం అన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు బాణాల రామయ్య, టీసీహెచ్ చెన్నయ్య, కెవి కృష్ణగౌడ్, మన్నె సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు అయిన ప్రకాశం జిల్లా, టంగుటూరు మండలం, టంగుటూరు గ్రామ కాపురస్తురాలు మక్కెన వెంకట క్రిష్ణారావు గారి భార్య మక్కెన పద్మ అను వారు నాకు ఇచ్చిన సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, లోగడ నా క్లయింటు చిన్నాన్నలైన బెల్లం రామయ్య మరియు బెల్లం కోటయ్య గార్లు మరియు

నా క్లయింటు భర్త గారైన మక్కెన వెంకట క్రిష్ణారావులు కలిసి అత్తాపురం యాదిరెడ్డి, అత్తాపురం జంగారెడ్డి, వగైరాలు కలిసి కె.మాధవ రెడ్డి, తండ్రి గాల్ రెడ్డి అను వారికి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ చెందజేయగా, వీరివద్ద నుండి నాక్లయింటు చిన్నాన్నలైన బెల్లం రామయ్య మరియు బెల్లం కోటయ్య మరియు నా క్లయింటు భర్త గారైన మక్కెన వెంకట క్రిష్ణారావు గార్లు తేది.06-11-1992న కొనుగోలు చేసి, నల్లగొండ జిల్లా, రామన్న పేట సబ్ రిజిష్టార్ ఆఫీసు నందు దస్తావేజు నెం.29/1993 రు. దస్తావేజు నెం.35/1993రు మరియు దస్తావేజు నెం.39/1993 రుగా రిజిష్టరు కాబడిన ఆస్థులను మా స్వాధీనానుభవములో ఉండి సర్వసంపూర్ణ హక్కులతో అనుభవించుచున్నాము. సదరు పై తెలిపిన మూడు (3) దస్తావేజులు తేది 20-08-2025న టంగుటూరులోని మాఆఫీసు నుండి జెరాక్స్ సెంటర్‌కు పోయి, తిరుగు వచ్చు సమయములో మార్గమధ్యలో సదరు దస్తావేజు తాలూకు కవరు పోయినది, తిరిగి అంతట వెతికిననూ కనిపించలేదు. పై తెలిపిన దస్తావేజు నెం.29/1993 రు, దస్తావేజు నెం.35/1993రు మరియు దస్తావేజు నెం. 39/1993రు తాలూకు ఒరిజినల్ పేపర్స్ ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రస్సుకు తెలియపరచవలసినదిగా కోరుచున్నాను.

ఒంగోలు
తేది : 22-08-2025 ఇట్లు
సుంకర వెంకట రంగయ్య
అడ్వకేట్
జిల్లా కోర్టు ఎదురు,
గ్రౌండ్ ఫ్లోర్ గోల్డెన్ టవర్స్,
ఒంగోలు. ప్రకాశం జిల్లా.
సెల్ 9949535789.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, అద్దంకి

I. A.No: 936/2020
O.S. No: 88/2020

దేవినేని హరిప్రసాదరావు మరియు కొందరు .... పిటిషనర్స్
మరియు
సయంపు చిన్న వీరనారాయణ మరియు కొందరు ..... రెస్పాంటెంట్స్

To
సయంపు చిన్న వీరనారాయణ **R-1**
S/o రామచంద్రయ్య
R/o మైలవరం గ్రామం, అద్దంకి మండలం, బాపట్ల జిల్లా.
సయంపు వెంకట మారుతీ పూర్ణచంద్రరావు **R-2**
S/o హనుమంతరావు
R/o మైలవరం గ్రామం, అద్దంకి మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు దావాలో ఇంజక్షన్ పిటీషన్ నిమిత్తం మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినా తీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు తేది:25-08-2025న ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల లోపు పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో దావాని మీకు పరోక్షంగా తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి అనుమతితో//
మోతుకూరి సుభాష్ బాబు
మద్దినేని గృహలక్ష్మి
అడ్వకేట్స్, అద్దంకి

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, అద్దంకి

O.S. No: 370/2021

మారెళ్ళ వెంకాయమ్మ .....వాది
మరియు
సత్తెనపల్లె సింగరకొండ మరియు కొందరు ..... ప్రతివాదులు

To
మారెళ్ళ లక్ష్మి D/o లేటు సింగరకొండ
W/o శ్రీను R/o బ్రహ్మంగారి గుడి వద్ద,
బీసీ కాలనీ, ఇసుక దర్శి పోస్టు,
మార్టూరు మండలం బాపట్ల జిల్లా.

పై నంబరు దావాలో నీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు తేది: 25-08-2025న ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల లోపు పై తెలిపిన కోర్టువారు ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనిచో దావాని మీకు పరోక్షంగా తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //
మోతుకూరి సుభాష్ బాబు
మద్దినేని గృహలక్ష్మి
అడ్వకేట్స్, అద్దంకి

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ ప్రకాశం జిల్లా ఫ్యామిలి జడ్జి కమ్ 8వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో, ఒంగోలు.

I.A.NO.99/2023
O.S.NO 221/2016

వజ్జ విఘ్నేశ్వర రావు .....పిటిషనర్/వాది
మరియు
M/S సాయి లక్ష్మి టుబాకో కంపెనీ Rep. by its మేనేజింగ్ పార్టనర్ కంచర్ల వెంకటేశ్వర్లు మరియు 11 మంది ఇతరులు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To
(R7) కంచర్ల మురళీ, హిందూ,
వ్యాపారం, పార్టనర్,
M/S సాయి లక్ష్మి టుబాకో కంపెనీ,
R/o దావగూడూరు గ్రామం & పోస్ట్,
జరుగుమల్లి మండలం, ప్రకాశం జిల్లా.

నోటీసు

పై నెంబరు పిటిషనులో 7వ రెస్పాండెంట్ కునోటీసు నిమిత్తం తేదీ.10-09-2025కి వాయిదా అయిఉన్నది. కావున ఆరోజు ఉదయం గం. 10.30ని.లకు మీరు స్వయముగా కాని, అడ్వొకేట్ ద్వారాకాని, పైకోర్టువారి ఎదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయటమైనది.

// కోర్టువారి అనుమతితో //
ఒంగోలు,
తేది 22-08-2025. ఇట్లు
పరుచూరి లక్ష్మీకుమారి
SK Manzoor Ahmed
పిటిషనర్ తరుపు న్యాయవాదులు,
ఒంగోలు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 459/2016

పిట్టల రంగబాబు ..వాది
వర్సస్
పసుపులేటి చిన్న నాగయ్య (మరణించారు)
మరియు 2 నుండి 4 అతని వారసులు
పసుపులేటి నారాయణ (మరణించారు)
మరియు 5 మరియు 6 అతని వారసులు
పసుపులేటి నాగేశ్వర రావు మరియు ముగ్గురు ..ప్రతివాదులు

టు,
ప్రతివాదుల చిరునామా
3వ ప్రతివాది) పసుపులేటి నాగేశ్వర రావు
తండ్రి పసుపులేటి చిన్న నాగయ్య, వయస్సు సుమారు 52 సంవత్సరాలు, హిందూ, వ్యాపారము, నివాసి జంగంగుంట్ల గ్రామం మరియు పోస్టు, కంభం మండలం, ప్రకాశం జిల్లా.
6వ ప్రతివాది) పసుపులేటి బాబు
తండ్రి లేటు పసుపులేటి నారాయణ, వయస్సు సుమారు 32 సంవత్సరాలు, హిందూ, వ్యవసాయం, నివాసి జంగంగుంట్ల గ్రామం మరియు పోస్టు, కంభం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది దావా ప్లైంటు పరిహారం రాగోరి మీ పైగిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 26వ తేదీ ఆగష్టు నెల 2025 సం:లో ఉన్నది. మీరు ఆ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేని చో మీ పరోక్షమునందు దావా విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
గిద్దలూరు
తేదీ : 22-08-2025 ఇట్లు
శ్రీ షేక్ యాసిన్ బాషా,
వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9346513649

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

As No : 2/2025

Between
1.కొప్పర్తి విజయభాస్కర్ రెడ్డి,
2.వానిపెంట వెంకటేశ్వర్లు .... అప్పిలెంట్
And
ఇంటూరి చిరంజీవి మరియు ఏడుగురు ఇతరులు .... రెస్పాండెంట్స్

To
R1) ఇంటూరి చిరంజీవి తండ్రి ఆనంద్ రాము, వయసు 52 సం, వ్యవసాయం మరియు వ్యాపారం, పర్మినెంట్ R/o.D.No.14- 1- 112/3, బాపూజీ హాస్పిటల్ ప్రక్కన, మునిసిపల్ బాలుర హై స్కూల్ రోడ్డు, చీరాల టౌన్, మరియు మండలం, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.
R7) ఉల్లిపాలెపు జయ భవాని భర్త శ్రీనివాసరావు తండ్రి ఇంటూరి ఆనందరాము, వయస్సు 46 సం వ్యవసాయం, వ్యాపారం, పర్మినెంట్ R/o.D.No.14- 1- 112/3, బాపూజీ హాస్పిటల్ ప్రక్కన, మునిసిపల్ బాలుర హై స్కూల్ రోడ్, చీరాల టౌన్ మరియు మండలం, బాపట్ల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ .... రెస్పాండెంట్స్

పైన తెలుపబడిన అప్పిలు సూట్ లో మీకు అనగా R1 మరియు R7 కు అనేక పర్యాయములు కోర్టు వారి ద్వారా, రిజిస్టర్ పోస్ట్ ద్వారా నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక కోర్టు వారు పేపర్ పబ్లికేషన్ కి ఆర్డర్ వేసి ఉన్నారు. కావున మీరు వాయిదా తేది: 24-09-2025న ఉ10.30ని.కు పైకోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా మీఅడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది: 24-09-2025
ఇట్లు
మల్లెల పట్టాభిరామిరెడ్డి,
అప్పిలెంట్ తరపు న్యాయవాది,
దరిశి, ప్రకాశం జిల్లా,
సెల్ నెం:9494740955

కానిస్టేబుల్ అభ్యర్థుల ధ్రువ ప్రతాలు పరిశీలన

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల నియామక ప్రక్రియలో భాగంగా శుక్రవారం ధ్రువ పత్రాలను పరిశీలించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పి దామోదర్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు మరియు డీపీఓ సిబ్బంది ధ్రువ పత్రాలను పరిశీలించారు. మొత్తం 349 మంది అభ్యర్థులకు గాను 327 మంది హాజరయ్యారు. సివిల్144/153, ఎపిఎస్పి -183/196 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వారి విద్యార్హత, కుల ధ్రువీకరణ పత్రం, స్థానికత సర్టిఫికేట్, స్పెషల్ కేటగిరి మరియు ఇతర అవసరమైన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి అభ్యర్థి సమర్పించిన పత్రాలను కుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. సరైన ధ్రువీకరణ పత్రాలు ఉన్న అభ్యర్థులకే ఉద్యోగం వస్తుందనర్నారు. ఎవరైనా తప్పుడు పత్రాలు అందజేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పత్రాల పరిశీలన అనంతరం, అర్హత ఉన్న అభ్యర్థులను తదుపరి నియామక దశకు ఎంపిక చేస్తారని తెలిపారు. అభ్యర్థులు తమ ధ్రువ పత్రాలను సమర్పించడానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే అక్కడికక్కడే నివత్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎఒ పిఇ విజయ కుమార్, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, డీపీఓ సూపరింటెండెంట్లు యస్.కె. సంధానిబాషా, డి.శైలజ, డిపిఒ సిబ్బంది పాల్గొన్నారు.



ధ్రువ పత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

మండల మహాసభలను జయప్రదం చేయాలి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి. కొండారెడ్డి

ప్రజాశక్తి - పిసిపల్లి, కనిగిరి

సిఐటియు కనిగిరి మండల 10వ మండల మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి.కొండారెడ్డి కోరారు. షేక్ పీరావలి అధ్యక్షతన సిఐటియు కనిగిరి మండల కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ కనిగిరి మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల కాలంలో అనేక పోరాటాలు చేసి విజయం సాధించినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాల విధానలకు వ్యతిరేకంగా మరియు స్థానిక సమస్యలు రాజీలేని పోరాటం చేసినట్లు తెలిపారు. జిల్లా కార్యదర్శి పిసి. కేశవరావు మాట్లాడుతూ కనిగిరిలో వీధి వ్యాపారులు, తోపుడు బండ్లు ,ఆటో, బిల్డింగ్, ముఠా, స్కీం వర్కర్లు, కాంటాక్ట్ కార్మికుల, సమస్యలపై సిఐటియు పోరాటాలు చేసి విజయం సాధించినట్లు తెలిపారు. కనిగిరిలో పేదల పక్షాన, కార్మికుల పక్షాన నిలబడి, అనేక ఆందోళనలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు సీత, రాజ్యలక్ష్మి, ఎన్.పద్మ, అచ్చమ్మ ,సుజాత, చెన్నయ్య, సిహెచ్ ప్రసాద్, జి.ఓబులు, ఎన్.మార్కు, దానం, పిచ్చయ్య, బొర్రయ్య ,పి.నరేంద్ర పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జివి. కొండారెడ్డి

నిధుల దుర్వినియోగంపై విచారణ

ప్రజాశక్తి-పామూరు

పామూరు మండలం గోపాలపురం గ్రామ సంఘం నిధుల చెల్లింపులో దుర్వినియోగంపై శుక్రవారం వెలుగు కార్యాలయంలో విచారణ నిర్వహించినట్లు ఏపీడీ కె.లక్ష్మారెడ్డి తెలిపారు. లక్ష్మిరెడ్డి విలేకరులతో మాట్లాడారు. గోపాలపురం గ్రామ సంఘం గ్రూపులో ఐదు రకాల రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. లావాదేవీల్లో మొత్తం రూ.36,75,899 రూపాయల మేర అవినీతి జరిగినట్లు గతంలో ఫిర్యాదు వచ్చినట్లు తెలిపారు. శ్రీనిధి ద్వారా రూ.8,56,866 రూపాయలు, సీసీఎల్ ద్వారా రూ.19,50,000, సిఐఎఫ్ ద్వారా రూ.3,80,000, ఎస్సి ఎస్పి ద్వారా రూ.1,82,000, బ్యాంకు లికేంజి లింకింగ్ ద్వారా రూ. 3,07,000 రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా నుంచి వచ్చిన అధికారులు ఐదు గ్రూపులుగా ఏర్పడి విచారణ చేస్తున్నట్లు తెలిపారు. గ్రూపు సభ్యుల నుంచి సమాచారం తీసుకుంటున్నామన్నారు. తప్పు జరిగితే ఎంతటి వారినైనా సహించేదిలేదనారు. గ్రూపు సభ్యులకు న్యాయం చేస్తామని తెలిపారు. రికార్డుల పరిశీలనలో ఎపిఎండి దానశ్రీ, ఎజిఎం ఉదయ్ కిరణ్, డిపిఎపిఎం నారాయణ, ఆదిశేషు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారులు

బకాయిలు ఇప్పించాలని ఎస్పికి వినతి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరంలో 'మై కేబుల్ నెట్వర్క్' పేరుతో కేబుల్ నెట్వర్క్ నిర్వహించిన కొండూరి విశ్వసేన్ తనకు రావాల్సిన బకాయిలను ఇప్పించాలని కోరుతూ ఎస్పి దామోదర్ను శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. అనేక సంవత్సరాల నుంచి ఒంగోలులో తాను కేబుల్ నెట్వర్క్ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2024లో వెంకటరమణ కేబుల్ నెట్వర్క్ స్పేర్ తో కొత్త సంస్థను స్థాపించినట్లు తెలిపారు. అనంతరం ఒంగోలులోని అన్ని కేబుల్ నెట్వర్క్ లను బలవంతంగా అందులో విలీనం చేసినట్లు తెలిపారు. అనంతరం తనకు రావాల్సిన బకాయిలు ఇవ్వకుండా కాల యాపన చేస్తున్నట్లు తెలిపారు. పదేపదే వాయిదాలు వేస్తున్నారని తెలిపారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జోక్యం చేసుకుని మిగతా కేబుల్ నెట్వర్క్ యజమానులకు సంబంధించిన బకాయిలు ఇప్పించినట్లు తెలిపారు. తన బకాయిల విషయంలో కాలయాపన చేస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని పరిశీలించి తనకు న్యాయం చేయాలని ఎస్పిని కోరారు. ఈ కార్యక్రమంలో ఒపిడిఆర్ అధ్యక్షుడు చావలి సుధాకర్, వెంకటస్వామి, లక్ష్మీనారాయణ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్పి కార్యాలయం వద్ద మైకేబుల్ ఎమ్.డి. నాయకులు

సిగ్గుగా లేదా.?

(మొదటిపేజీ తరువాయి)

ఆసుపత్రులపై దష్టి సారిస్తున్నారా.? లేదా..?. హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ కమిటీలను నియమించరా..? కనీసం సమీక్షా సమావేశానికి వచ్చేటప్పుడు కూడా నివేదికలు సమగ్రంగా తయారు చేసుకుని రారా.?' అని డిసిహెచ్ఎస్ శ్రీనివాస నాయక్పై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రిని గత నెలలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రితో కలిసి తాను తనిఖీ చేసినప్పుడు చర్చకు వచ్చిన సమస్యల పరిష్కారానికి మీరేమి చర్యలు తీసుకున్నారు ..? నాకు రిపోర్టు పంపించాలని చెప్పాను కదా.! ఎందుకు పంపించలేదు..? మీ స్థాయిలో మీరు చెయ్యరు .. నేను చెప్పిన పనీ చేయరా..!?'.. అని మార్కాపురం ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ రామచంద్రరావును కలెక్టర్ ప్రశ్నించారు. కీలకమైన శాఖలోని ఉన్నతాధికారుల్లో ఇంత నిర్లక్ష్య ధోరణి ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా విభాగాల ఉన్నతాధికారులు అందరూ తమ పరిధిలోని ఆసుపత్రులపై మరింతగా దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్య సేవలపై ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి ప్రభుత్వం అభిప్రాయాలు సేకరిస్తున్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని అన్నారు. రోగులతో ప్రవర్తించే తీరుపై ఆసుపత్రిలోని వైద్యులకు, సిబ్బంది అందరికీ అవగాహన కల్పించాలని అధికారులకు చెప్పారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తేలికగా తీసుకోవద్దని, క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డిఎంహెచ్ఒ వెంకటేశ్వర్లు, ఒంగోలు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ మాణిక్యరావు, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ హేమంత్, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల సూపరింటెండెంట్లు, ఏపీఎంఎస్ ఐడిసి అధికారులు, డిప్యూటీ డిఎంహెచ్వోలు, తదితరులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి శిద్దా కుటుంబ సభ్యులు

'శిద్దా' ఇంట్లో వరలక్ష్మి వత్ర పూజలు

ప్రజాశక్తి-చీమకుర్తి

మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఇంట్లో వరలక్ష్మి వ్రత పూజలు ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని వరలక్ష్మి వ్రత పూజా కార్యక్రమాలు నిర్వహించారు.వేద పండితులు నేలబట్ల రామకష్ణ శాస్త్రి ఆధ్వర్యంలో ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్నదానం నిర్వహించారు. మహిళలకు పసుపు కుంకుమ తాంబూలాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు శిద్దా సుధీర్ కుమార్, శతి దంపతులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సతీమణి నాగసత్యలత, మన్యం సునీత ఫణి కుమార్ దంపతులు, శిద్దా బాలాజీ దంపతులు, శిద్దా ఆరాధ్య, శిద్దా విష్ తదితరులు, చీమకుర్తి, సంతనూతలపాడు గ్రామాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుడు మృతి

ప్రజాశక్తి-కురిచేడు

కురిచేడు గ్రామపంచాయతీ స్వచ్ఛభారత్ కార్మికుడిగా పనిచేస్తున్న మాతంగి విజయబాబు (44) గురువారం రాత్రి మృతచెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను ఎంపిడిఒ కెజిఎస్. రాజు, పంచాయతీ కార్యదర్శి చాంద్బి పరామర్శించారు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ. 20,000 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ దుకాణంలో తనిఖీ

ప్రజాశక్తి-మద్దిపాడు : రేషన్ దుకాణం పై విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ అరవకుమార్ శుక్రవారం విచారణ చేపట్టారు. మద్దిపాడు మండల పరిధిలోని దొడ్డవరం గ్రామంలో రేషన్ షాపు నెంబర్ 21 డీలర్ పేదలకు రేషన్ బియ్యం సక్రమంగా ఇవ్వడం లేదంటూ ఆ గ్రామ సర్పంచి పూనూరి సుబ్బారావు జాయింట్ కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. అందులో భాగంగా విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ దొడ్డవరం గ్రామంలోని రేషన్ దుకాణంలో తనిఖీ చేశారు. కార్డుదారులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. నివేదికను జాయింట్ కలెక్టర్కు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

పొగాకు బేళ్ల తిరస్కరణ

ప్రజాశక్తి -కొండపి : కొండపి పొగాకు వేలం కేంద్రానికి క్లస్టర్ పరిధిలోని నేతివారిపాలెం, రామచంద్రాపురం గ్రామాలకు చెందిన రైతులు 981 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 624 బేళ్లుఅమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 357 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.294,కనిష్ట ధర రూ. 140, సరాసరి ధర రూ.221.14 పైసలు పలికింది.

టంగుటూరు : టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం 794 బేళ్ళు తిరస్కరణ కు గురయ్యాయి. బోర్డు పరిధి లోని చింతలపాలెం, దావగూడూరు గ్రామాలకు చెందిన రైతులు 811 పొగాకు బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 17 బేళ్లను కొనుగోలు చేశారు. వివిధ కారణాల చేత 794 బేళ్లను తిరస్కరించారు.కిలో పొగాకు అత్యధిక ధర రూ.288, అత్యల్ప ధర రూ.140, సరాసరి ధర రూ.199-57 పైసలు పలికింది.

మార్కాపురం జిల్లాపై ఏకాభిప్రాయమే.!

(మొదటిపేజీ తరువాయి)

నేతల్లోనూ దీనిపై సందిగ్ధత లేదు. ఏ పార్టీలోనూ చర్చ లేదు. సవరణలు కూడా లేవు. పశ్చిమాన ఐదు నియోజకవర్గాలతో మార్కాపురం జిల్లా ఏర్పాటుకు ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారు. ప్రచారసభ ల్లోనూ పదేపదే చెప్పారు. అప్పటికీ, ఇప్పటికీ మార్పులు లేవు. దీనిపై అభిప్రాయాలు సేకరించాల్సిన అవసరం కూడా లేదు. గత ప్రభుత్వం జిల్లాల ప్రక్రియ తెరపైకి తెచ్చినప్పుడు పార్లమెంటు స్థానాల వారీగా చేసింది. అప్పట్లోనూ మార్కాపురం జిల్లా ఒక్కటే రాష్ట్ర స్థాయిలోనూ చర్చకు వచ్చింది. దీన్ని జిల్లాగా చేయాలనే సూచన ఉన్నతాధికారుల నుంచి కూడా అప్పట్లో వచ్చింది. పార్లమెంటు స్థానాల వారీగా జిల్లా ఏర్పాటుకు అప్పటి ప్రభుత్వం కట్టుబడి ముందుకు వెళ్లింది. దీంతో మార్కాపురం సాధ్యం కాలేదు. దీంతో పాటు అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలను ప్రకాశంలో కలపాలనే డిమాండ్కు అన్ని పార్టీలూ సమ్మతించాయి. ఎన్నికల్లో పోటీ చేసిన తెలుగుదేశం అభ్యర్థులు కూడా ఇదే విషయం చెప్పారు. వీటి విషయంలోనూ మరో అభిప్రాయం లేదు. ఇప్పుడు మంత్రులు ఈ ఎజెండాతో పర్యటిస్తే అనేక అంశాలు ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటి ఒంగోలుకు దగ్గరలో ఉన్న దర్శి నియోజకవర్గంలోని కొన్ని మండలాలను ప్రకాశంలోనే ఉంచాలనే డిమాండ్ ముందుకు వచ్చింది. ఇలాంటివి అనేకం వచ్చే అవకాశాలున్నాయి. మంత్రి డోలావీరాంజనేయస్వామి కూడా తన అభిప్రాయాన్ని మంత్రుల కమిటీకి నివేదించారు. ఎమ్మెల్యే దామచర్ల కూడా జిల్లాల ఏర్పాటుపై మంత్రులకు లేఖ పంపారు. అంతా సానుకూలంగానే గతంలో ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయడంతో పాటు, కందుకూరు, అద్దంకిని ప్రకాశంలో కలపాలని లేఖలు పంపారు. కమిటీ వేయడం కాలయాపనకా? లేక వెంటనే జిల్లా ప్రక్రియను ఏర్పాటు చేయడానికా? అనే చర్చ సాగుతోంది.

ప్రజాసమస్యలపై పోరాటాలు చేయాలి

కామ్రేడ్ దివి సాయిబాబు వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య



సాయిబాబా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గంగయ్య

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రజా సమస్యలపై, ప్రజల పక్షాన పోరాటాలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య కోరారు. సిపిఎం రేపల్లె డివిజన్ నాయకులు, కార్మికనేత కామ్రేడ్ దివి సాయిబాబు 19వర్ధంతి సభ స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించారు. వేమూరు, రేపల్లె నియోజకవర్గాల సిపిఎం సభ్యులకు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. సభకు సిపిఎం నాయకులు పి మనోజ్ కుమార్ అధ్యక్షత వహించారు. తొలుత కామ్రేడ్ దివి సాయిబాబు చిత్రపటానికి గంగయ్య, సాయిబాబు సతీమణి రజిని పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ కామ్రేడ్ దివి సాయిబాబు రేపల్లె ప్రాంతం సిపిఎం కార్యదర్శిగా, సిఐటియు, చేనేత కార్మిక నేతగా పాత రేపల్లే తాలూకా ప్రాతంలో కార్మిక, రైతాంగ, వ్యవసాయ కార్మిక, చేనేత కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు చేశారని కొనియాడారు. సాయి బాబు తుదిశ్వాస విడిచేవరకు పోరాడారని అన్నారు. ఆనారోగ్యంతో ఉన్నపటికీ ప్రజల్లో ఉండి చివరి వరకు ఎర్రజండా విడవని ఆదర్శప్రాయడు అన్నారు. చిన్న వయసులో ఆనారోగ్య సమస్యతో చనిపోవటం సీపీఎం ఉద్యమాన్నికి పెద్దలోటని అన్నారు. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు టి కృష్ణమోహన్ మాట్లాడుతూ ఎక్కువ వ్యవసాయ అదారిత ప్రాంతమని, కౌలు రైతులు ఎక్కువ సంఖ్యలో వ్యవసాయం చేస్తున్నారని అన్నారు. కౌలు గుర్తింపు కార్డులు యజమానితో సంబంధం లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొన్ని గ్రామాల్లో కౌలు కార్డులు ఇవ్వడానికి రైతులు సంతకాలు చేయడం లేదని, దీనివల్ల కౌలు రైతులకు కార్డు లేక ప్రభుత్వం ఇచ్చే పథకాలకు అనర్హులు అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కామ్రేడ్ దివి సాయిబాబా స్ఫూర్తితో ప్రజా సమస్యలపై సిపిఎం పనిచేస్తుందని అన్నారు. సభ అనంతరం సిహెచ్ గంగయ్య, సిహెచ్ మణిలాల్ వివిధ అంశాలపై వివరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జి సుధాకర్, సిపిఎం నాయకులు గొళ్ళ నాగరాజు, దీపాల సత్యనారాయణ, బొనిగల సుబ్బారావు, దానియేలు, కెవి లక్ష్మణరావు, నవీన్, నాగమల్లేశ్వరవు, దివి సాయిబాబు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రేపల్లె : సీపీఎం నాయకులు, కార్మికనేత కామ్రేడ్ దివి సాయిబాబు 19వర్ధంతి సభ శుక్రవారం నిర్వహించారు. సాయిబాబు చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు జి దానియేలు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడారు. కామ్రేడ్ సాయిబాబు సీపీఎం రేపల్లె ప్రాంతీయ కార్యదర్శిగా, సిఐటియు, చేనేత కార్మిక నేతగా, పాత రేపల్లే తాలూకా ప్రాతంలో కార్మిక, రైతాంగ, వ్యవసాయ కార్మిక, చేనేత ఉద్యమాల్లో తుదిశ్వాస వరకు పనిచేశారని గుర్తు చేశారు. చిన్న వయసులో ఆనారోగ్య సమస్యతో చనిపోవటం సీపీఎం ఉద్యమాన్నికి పెద్దలోటని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలు విజయవంతం చేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. సాయిబాబు స్ఫూర్తితో సీపీఎం పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. సభలో సిపిఎం నేతలు వై కిషోర్, కెవి లక్ష్మణరావు, డి అగస్టీన్, వై నవీన్, యు రామకృష్ణ, కె సాయి ప్రసాద్ పాల్గొన్నారు.



రేపల్లెలో నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు



అర్జీలు స్వీకరిస్తున్న చైర్మన్ మించాల సాంబశివరావు

సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

ప్రజాశక్తి - చీరాల

ప్రజా సమస్యలు పరిష్కారించేందుకే శాసన సభ్యులు ఎంఎం కొండయ్య క్యాంపు కార్యాలయంలో ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు మునిసిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు అన్నారు. ప్రజా దర్బార్‌లో 135 అర్జీలు అందాయని తెలిపారు. అర్జీలను సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించేందుకు ఎమ్మెల్యే కొండయ్య చర్యలు తీసుకుటారని అన్నారు. 135 అర్జీల్లో పెన్షన్‌కు 20, ఇళ్ల స్థలాలకు 110, ఇతర సమస్యలపై 5 అర్జీలు అందాయని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, కారంపూడి పద్మిని, ప్రసన్న పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్

జర్నలిస్టు మురళికి ఘన నివాళి

ప్రజాశక్తి - చీరాల

సాక్షి పత్రిక ఇంచార్జి, సీనియర్ జర్నలిస్టు కడియం మురళి (55) శుక్రవారం తెల్లవారు జామున గుంటూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన ఆకస్మిక మరణం ఆవేదన కలిగించింది. ఆయన మృత దేహాన్ని గుంటూరు హాస్పిటల్ నుండి చీరాల తరలిస్తున్న సమయంలో కారంచేడు గేటు సెంటర్ వద్ద మీడియా పత్రినిధులు ద్విచక్ర వాహనాలపై రాలీగా స్వగ్రహానికి తీసుకువెళ్లారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు ఆమంచి కృష్ణమోహన్ హరిప్రసాద్ నగర్‌లోని మురళి స్వగృహానికి చేరుకుని మృతదేహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పలువురు మీడియా ప్రతినిధులు, సన్నిహితులు, ప్రజా ప్రతినిధులు జర్నలిస్టు మురళి మృతదేహానికి నివాళులర్పించారు.



పండ్ల అలంకరణను ప్రదర్శిస్తున్న చిన్నారులు

పండ్లతో మంచి ఆరోగ్యం

ప్రజాశక్తి - చీరాల

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూలులో కిండర్ గార్డెన్ చిన్నారులతో పండ్ల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆపిల్, అరటి, మామిడి, జామ, ద్రాక్షతో పాటు విభిన్న రకాల పండ్ల ప్లకార్డులు, చిత్రాలు, పెయింటింగులు ప్రదర్శించారు. పండ్లు తినడం వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలను ఉపాధ్యాయులు వివరించారు. ప్రకృతి ప్రసాదించిన పండ్లు పిల్లల శారీరక, మానసిక వికాసానికి మేలుచేస్తాయని చెప్పారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ జీనా జెవిఆర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందుతుందని అన్నారు. సహజ ఆహారం వైపు మళ్లించాలని సూచించారు. పండ్లతో ఆకర్షణీయంగా చేసిన అలంకరణలు, పోస్టర్లు విద్యార్థులు ప్రదర్శించారు. కొంతమంది చిన్నారులు పండ్ల ప్రయోజనాలపై ప్రత్యేకంగా రైమ్స్ పాడి అందరి దృష్టిని ఆకర్షించారు.

ఆశా కార్యకర్తలను ఇబ్బంది పెడితే సహించం

ప్రజాశక్తి - బాపట్ల

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించే ఆశా కార్యకర్తలపై రాజకీయ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్, ఆశ కార్యకర్తల యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరమ్మ కోరారు. ఆశా కార్యకర్త వెంకాయమ్మను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ అప్పికెట్ల పిహెచ్‌సి వద్ద శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. అప్పికట్ల పిహెచ్‌సిలో ఆశా కార్యకర్తగా గత 20ఏళ్లుగా పనిచేస్తున్న మద్దిబోయిన వెంకాయమ్మను రాజకీయ నాయకులతో పాటు అధికారులు సైతం వేధిస్తూ పదేపదే షోకాజు నోటీసులు ఇస్తూ వృత్తిపరంగానే గాక మానసికంగా హింసకు గురి చేస్తున్నారని అన్నారు. అనంతరం వెంకాయమ్మకు అధికారులు ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోవాలని కోరుతూ డిఎం అండ్ హెచ్‌ఒ కార్యాలయం వద్ద నిరసనకు దిగారు. ఆశా వర్కర్లపై రాజకీయ కక్ష సాధింపు చర్యలతో అధికారులు వేధిస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఆశ వర్కర్లకు సిఐటియు అండగా నిలుస్తుందని అన్నారు. అనంతరం డిఎం అండ్ హెచ్‌ఒ ఎస్ విజయమ్మకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె శరత్, ఆశా కార్యకర్తల యూనియన్ నాయకులు కృష్ణవేణి పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఆశా కార్యకర్తలు

చిన్నారులకు ఆధునిక వైద్యసేవలు

ప్రజాశక్తి - రేపల్లె

గ్రామీణ ప్రాంత చిన్నారులకు మెరుగైన ఆధునిక వైద్య సేవలు అందించేందుకు స్టార్ కిడ్స్ చిన్నపిల్లల వైద్యశాల ఏర్పాటు చేయటం అభినందనీయమని మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. డాక్టర్ తాహెర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టార్ కిడ్స్ చిన్నపిల్లల హాస్పిటల్ ఆయన ప్రారంభించారు. గ్రామీణ ప్రజల అవసరాలు దృష్టిలో ఉంచుకొని మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో అత్యాధునిక సౌకర్యాలతో హాస్పిటల్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. హాస్పిటల్ వైద్యులు డాక్టర్ తాహెర్ అహమ్మద్ మాట్లాడుతూ హైదరాబాద్ అపోలో హాస్పటల్ నందు గత 20ఏళ్లుగా చిన్న పిల్లల వైద్య నిపుణులుగా పనిచేసిన అనుభవం ఉందన్నారు. తాను పుట్టి పెరిగిన ఊరిలో చిన్నారులకు వైద్య సేవలు అందించాలనే ఆశయంతో హాస్పిటల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ వసంతం వీరరాఘవయ్య, డాక్టర్ చైతన్య, డాక్టర్ సుబ్బారావు, కోడే గౌరీ శంకర్, కాటూరి శివ పాల్గొన్నారు.



వైద్యశాల ప్రారంభిస్తున్న అనగాని శివప్రసాద్

పావులూరులో రోటరీ ఆధ్వర్యంలో నేత్రదానం

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని పావులూరులో చిడిపూడి అంజమ్మ (80) వృద్ధాప్యరీత్యా అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు ఆమె కళ్ళను దానం చేశారు. పెదకాకానికి చెందిన శంకర్ నేత్ర వైద్యశాల వైద్యులు వచ్చి అంజమ్మ కంటి కార్నియాను శుక్రవారం సేకరించారు. కుమారులు సుబ్బారెడ్డి, అంజయ్యరెడ్డి, వెంకటరెడ్డి కుమార్తెలు వెంకాయమ్మ, వరలక్ష్మి, పున్నమ్మను రోటరీ అవయవ దాన కమిటీ వెంకటేశ్వర్లు, సోమేపల్లి రామ్మోహన్రావు, రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు బలగం కోటేశ్వరరావు, అలవల రాఘవరెడ్డి అభినందించారు. మాజీ సర్పంచ్ పులకండ భద్రరెడ్డిగ్రా ఉన్నారు.



చిడిపూడి అంజమ్మ



శివప్రసాద్‌కు వినతి పత్రం అందిస్తున్న మైక్‌సెట్ వర్కర్లు

మైక్ సెట్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

ప్రజాశక్తి - రేపల్లె

మైకుసెట్ నిర్వాహకులు, కార్మికుల ఉపాధిని దెబ్బ తీసే విధంగా మచిలీపట్నం పరిధిలోకి రేపల్లె మైక్‌సెట్స్ రాకూడదంటూ మచిలీపట్నం పోలీసులు ఆంక్షలు విధించటం వల్ల ఉపాధి కోల్పోతున్నామని రెవిన్యూ మంత్రి సత్యప్రసాద్ కార్యాలయంలో అనగాని శివప్రసాద్‌కు గణేష్ మైకుసెట్, లైటింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడారు. రాష్ట్రంలో పెద్దపండుగలా వినాయక చవితి, సంప్రదాయ జాతరలు సందర్భంగా డప్పులు వాళ్ళు, మైకుసెట్స్, లైటింగ్, సింగర్స్, మండపాల డెకరేషన్ రెండు తెలుగు రాష్ట్రాల్లో విజయవాడ, హైదరాబాద్, ఖమ్మం, గుంటూరు, పల్నాడు, మచిలీపట్నం వంటి చోట్ల నుండి రేపల్లె వస్తారని అన్నారు. ఇక్కడ మైకుసెట్ వర్కర్స్ మచిలీపట్నం, ఇతర జిల్లాలకు కూడా వెళుతుంటారని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఎప్పుడు మా ఊరిలో మీ మైకుసెట్ పెట్టకోడదనే ఆంక్షలు లేవని అన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో మొదటి సారి మచిలీపట్నం పోలీసులు రేపల్లె మైకుసెట్స్ రాకూడదనే ఆంక్షలు వల్ల వినాయకచవితికి ఇప్పటికే అడ్వాన్స్ తీసుకొని ఒక మైక్‌సెట్ వల్ల కనీసం 5గురికి తగ్గకుండా ఉపాధి ఉంటుందని, అన్నారు. ఏడాదంతా ఖాళీగా ఉన్నప్పటికీ ఒక వినాయక చవితి పండుగ వల్ల ఏడాదికి సంబంధించి షాపు అద్దెలు, పిల్లలు చదువులు, సంవత్సరం మొత్తం చేసిన అప్పులు తిరిగి చెల్లించేలాగ ఉపాధి ఉంటుందని అన్నారు. యూనియన్ నాయకులు కె రవికుమార్, ఎం మరియదాసు, చిల్లి రమేష్, ఎస్‌కె నబీషా, జి హనుమంత రావు, రవి, ఎస్‌కె బాషా, సిహెచ్ చంటి, స్వామి పాల్గొన్నారు.

26న మండల సమావేశం

ప్రజాశక్తి - సంతమాగులూరు

ఈనెల 26న మంగళవారం ఎంపిపి వై ఎల్లమంద అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపిడిఒ జ్యోతిర్మయి తెలిపారు. సమావేశంకు ఆయా శాఖల అధికారులు సమగ్ర నివేధికలతో హాజరు కావాలని కోరారు.

సమాజ మార్పు కోసమే కమ్యూనిస్టుల పోరాటం

సినీ దర్శకులు బాబ్జీ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ



బాబ్జీ

'ఒక్కరోజైనా ఒక్కసారైనా కమ్యూనిస్టుగా బతుకు మిత్రమా.. ఆ గొప్ప నీకు తెలుస్తుంది మిత్రమా..' గత కొన్నేళ్లుగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఈ పాట వినిపించని గ్రామం లేదంటే అతిశయోక్తి కాదు. ఎర్రజెండా పార్టీలకు ఈ పాట ముఖ్యమైన గీతంగా మారింది. ఈ పాటను రచించిన బాబ్జి శుక్రవారం నాడు ఒంగోలుకు వచ్చారు. సిపిఐ రాష్ట్ర మహాసభల సందర్భంగా నిర్వహిస్తున్న కళా ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొనేందుకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. సమాజ మార్పు కోసం కమ్యూనిస్టు పార్టీలు ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తున్నాయని చెప్పారు. 'పోలీసు వారి హెచ్చరిక' చిత్రానికి పాజిటివ్ టాక్ ఇచ్చిన ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాకళలు..ఎప్పటికీ సజీవమే..

ప్రముఖ వాగ్గేయకారుడు గోరటి వెంకన్న

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ



గోరటి వెంకన్న

ప్రజల హితం కోసం పుట్టి.. వారి ఆవేదనలతో పాటు సమాజం, సంస్కృతులను ప్రతిబింబిస్తూ పోరాటాలకి మార్గదర్శ కమైన ప్రజాకళలు ఎప్పటికీ సజీవమేనని ప్రముఖ వాగ్గేయ కారుడు గోరటి వెంకన్న స్పష్టం చేశారు. శుక్రవారం సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఒంగోలు వచ్చిన ఆయన ఎంసిపిఎ భవనంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రాచీన రాజ్యాధికార వ్యవస్థల నుంచి నేటి కేపిటలిస్టు నిరంకుశ శక్తుల వరకు ప్రజాకళలు ఎప్పటికప్పుడు ఘర్షణ పడుతూ, సమాజ మార్పులో కీలకపాత్ర పోషించాయని ఆయన విశ్లేషించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు పెంచలయ్య, చంద్ర నాయక్, వెంకటరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ భూముల పరిశీలన

ప్రజాశక్తి-జరుగుమల్లి



భూములు పరిశీలిస్తున్న జేసీ

జరుగుమల్లి మండలం దావ గూడూరు గ్రామంలో ప్రభుత్వ భూములను జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ శుక్రవారం పరిశీలించారు. దావగూడూరు గ్రామంలో 150.29 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందన్నారు. ప్రభుత్వ భూములలో ఆక్రమణలు జరగకుండా చూడాలని తహశీల్దార్ మురళిని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీనివాసరావు, సర్వేయర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉచిత వాహన పార్కింగ్ ఏర్పాటు చేయాలి

సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఒంగోలు నగర ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలలో పార్కింగ్ సౌకర్యాల లేమి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) నగర కమిటీ వెల్లడించింది. ఈ సమస్యపై పార్టీ తరపున నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు శుక్రవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. బస్టాండ్ ఆవరణలో వాహనాలు నిలుపుకునే పార్కింగ్ సదుపాయం లేక ప్రహరీ వద్ద పార్క్ చేసిన వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేస్తున్నారని, ఫైన్లు విధించి కోర్టులకు పంపుతున్నారని తెలిపారు. ప్రయాణికులు తమ కుటుంబసభ్యులను ఆర్టీసీ బస్టాండ్ వద్ద దింపడానికి లేదా తీసుకువెళ్లడానికి వాహనాలు నిలిపే అవకాశం లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా స్త్రీ శక్తి పథకం అమల్లోకి వచ్చిన తర్వాత బస్టాండ్ ప్రయాణికులు రద్దీ గణనీయంగా పెరిగిందని, దీనికి అనుగుణంగా సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించకపోతే ప్రజల తరపున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

మహాసభలపై విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ



పెంపకందారులతో మాట్లాడుతున్న నేతలు

రాష్ట్ర గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ ప్రచార కార్యక్రమాలు ఊపందుకున్నాయి. శుక్రవారం ఒంగోలు మండలంలోని కరువది, ఉలిచి గ్రామాల్లో కరపత్రాల పంపిణీ, గ్రూప్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు మాట్లాడుతూ ఈ నెల 26, 27వ తేదీలలో ఒంగోలు కాపు కళ్యాణమండపంలో రాష్ట్ర మహాసభలు జరగనున్నట్లు తెలిపారు. మహాసభలకు ముఖ్య అతిథులుగా పశుసంవర్ధక శాఖ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ టి.దామోదర్ నాయుడు, రైతు సంఘం రాష్ట్ర నాయకుడు వి.శ్రీనివాసరావు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కుమ్మరి నరసింహారావు, వి.లక్ష్మయ్య, మొనపాటి వేణు, వై. రామయ్య, వై.శ్రీను, వై.గంగయ్య, కొనికి శ్రీను, బోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విజ్ఞానదాయకం..పుస్తక మహోత్సవం

ఎనిమిదో రోజు ఉత్సాహభరితం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఒంగోలు మూడో పుస్తక మహోత్సవం ఎనిమిదో రోజు శుక్రవారం పాఠకుల సందడితో ఉత్సాహభరితంగా కొనసాగింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, రచయితలతో ప్రాంగణం కిక్కిరిసింది. కథల పుస్తకాలు, రంగుల పుస్తకాలు, యాక్టివిటీ పుస్తకాలు, నవలలు కొనుగోలు చేస్తూ పుస్తక స్టాల్స్ వద్ద సందడి చేశారు.

మధ్యాహ్నం దేశభక్తి గీతాల పోటీతో వేదిక ఉల్లాసం నింపింది, 80 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన సైన్స్ ప్రయోగాల ప్రదర్శనలు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

సాయంత్రం విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ వారు రెండు పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, నాయకులు జె.వి.వి. సత్యనారాయణ, విబిఎఫ్ఎస్ ప్రతినిధులు కె లక్ష్మయ్య, మనోహర్ నాయుడు తదితరులు హాజరయ్యారు.

ఇదే వేదికపై రాత్రి దుగ్గెనపల్లి ఎజ్రాశాస్త్రి రచించిన గంగజాతర నవల ఆవిష్కరణ జరిగింది. సామాజిక రుగ్మతలను ప్రతిబింబించే



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ఈ రచనపై సాహిత్య వేత్తలు పాటిబండ్ల ఆనందరావు, పొన్నూరు వెంకట శ్రీనివాసులు, తేళ్ల అరుణ, కెవి.సాగర్, పందిటి వీరస్వామి, కోటేశ్వరరావు విశ్లేషణాత్మకంగా వివరించారు.

సైన్స్ ప్రదర్శనలు..

జనవిజ్ఞానవేదిక (జెవివి) ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్స్‌పోలో గాజు పెంకులపై నడక, మేకుల పడక (నెయిల్ బెడ్)పై కూర్చోవడం, మ్యాజిక్ బాక్స్, శంఖు ప్రయోగం వంటి అంశాలు ఆసక్తిని రేకెత్తించాయి. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఆర్. శివ నాగేశ్వరరావు చేసిన ప్రదర్శనలు అందరి దృష్టిని ఆకర్షించాయి. కార్యక్రమంలో జెవివి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.హెచ్. జయప్రకాశ్, ప్రజాశక్తి బుక్ హౌస్ జనరల్ మేనేజర్ లక్ష్మయ్య, ప్రముఖ మెజీషియన్ రామన్ పాల్గొన్నారు.










ఉపరాష్ట్రపతి అభ్యర్థిని కలిసిన టిడిపి ఎంపీలు

ఉప రాష్ట్రపతి అభ్యర్థిని కలిసిన ఎంపీ మాగుంట

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్‌కు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం న్యూ ఢిల్లీలో ఆయనను సిఎం చంద్రబాబు నాయుడుతో కలిసి రాష్ట్ర పార్లమెంట్ సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కింజారపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు.


కేకు కట్ చేస్తున్న చిరంజీవి అభిమానులు

ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పద్మ విభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదినం సందర్భంగా ప్రకాశం జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో స్థానిక సంతపేటలోని శివం శరణాలయంలో పేదలకు అన్నదానం చేశారు. అనంతరం పుట్టిన రోజును కేకును కోసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు అడుసుమల్లి వెంకట్రావు, అయినాబత్తిని ఘనశ్యామ్, పైడి యుగంధర్, చిరంజీవి యువత కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్‌కె కరిముల్లా, మెట్టు సుబ్బయ్య, కొత్తపట్నం మండలం జనసేన అధ్యక్షులు నున్న జానకిరామ్, మేడిశెట్టి సుబ్బారావు, దలవాయి బాబు, పాపిశెట్టి సంతోష్, ఒంగోలు జనసేన ప్రధాన కార్యదర్శి ముత్యాల రామకృష్ణ, మోహన్, జనసేన శ్రీనివాస్, గుమ్మాల కన్నా, బద్దుల నాగరాజు, భూపతి రమేష్, షఫీ, నండూరి చంద్ర, డుంబు పాల్గొన్నారు.


రేపల్లెలో కేకు కట్ చేస్తున్న చిరంజీవి అభిమానులు

రేపల్లె : చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు మండలంలోని వడ్డీవారిపాలెంలో పాలంకి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ వడ్డీ లక్ష్మీజి, మాజీ సర్పంచ్ వడ్డీ శ్రీనివాసరావు, జనసేన నియోజకవర్గ లీగల్ అడ్వైజర్ ఆళ్ళ సూరిబాబు సంయుక్తంగా కేక్ కట్ చేసి చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాది గుడిపల్లి రవి కుమార్, మాజీ ఆర్మీ ఉద్యోగి పద్యాల కుటుంబరావు, తుమ్మల గోపి, మెగాస్టార్ అభిమానులు పాల్గొన్నారు.

డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సు

ప్రజాశక్తి - మెదరమెట్ల

స్థానిక రాధాస్ గీతం హైస్కూల్‌లో ఈగల్ టీం ఆధ్వర్యంలో ఎస్ఐ రఫీ అధ్యక్షతన డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. డ్రగ్స్ వలన యువత ఎలా చెడుతోవ పడుతున్నారనే విషయాలు వివరించారు. వాటివల్ల కలిగే దుష్ప్రయోజనాల ప్రభావం విద్యార్థులకు తెలిపారు. డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయడం ద్వారా 1972 టోల్ ఫ్రీ నెంబర్ గురించి విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాధ కృష్ణ కుమారి, డైరెక్టర్ డాక్టర్ అన్వర్ పాల్గొన్నారు.

పిజిఆర్‌ఎస్ అర్జీలు నాణ్యతతో పరిష్కరించండి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి అందిన అర్జీలను క్షుణంగా పరిశీలించి నాణ్యతతో సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా అధికారులు, పిజిఆర్ఎస్ ఆడిట్ టీమ్ అధికారులతో సమావేశమై శాఖల వారీగా పిజిఆర్ఎస్‌పై సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి పిజిఆర్ఎస్‌లో అందిన అర్జీల పరిష్కారంపై అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రజాభిప్రాయ సేకరణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందన్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీదారులకు నిర్ణీత గడువులోపు నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆదేశించారు. రెవెన్యూ, సర్వే సెటిల్మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్స్, పంచాయతీ రాజ్, విద్య, సిపిడిసిఎల్, మునిసిపల్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, దేవాదాయ తదితర శాఖలకు సంబంధించి ప్రజల నుండి అర్జీలు వస్తున్నాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిష్కరించిన అర్జీలు తిరిగి రీ ఓపెన్ కాకుండా సంబంధిత అధికారులు కరెక్ట్ ఎండార్స్‌మెంట్ ఇచ్చారా లేదా అని, అర్జీదారులు సంతృప్తి చెందారా లేదని ఆడిట్ టీమ్ కచ్చితంగా పరిశీలించాలని ఆదేశించారు.


మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

జిల్లాలో 47,200 అర్జీలను పరిష్కరించగా, 42,487 అర్జీలను ఆడిట్ చేసినట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన 16,834 అర్జీలను పరిష్కరించగా, 16,796 అర్జీలను ఆడిట్ చేశామన్నారు. రీ సర్వే గ్రామ సభల్లో వచ్చిన 8,624 అర్జీలను పరిష్కరించగా, 8,609 అర్జీలను ఆడిట్ చేశామని పిజిఆర్ఎస్ నోడల్ అధికారి పివిఎస్‌పి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీధర్ రెడ్డి కలెక్టర్‌కు వివరించారు. డివిజన్ వారీగా ఏర్పాటుచేసిన ఆడిట్ టీంచే పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియ పటిష్టంగా చేపట్టాలని నోడల్ అధికారిని ఆదేశించారు. సమావేశంలో డిఆర్‌ఒ బి చిన ఓబులేసు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ బాషా, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పానకాలరావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాసనాయక్, కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట పైర్ల సాగుతో భూమి సారవంతం

ప్రజాశక్తి - అద్దంకి

భూమిలో సేంద్రీయ కర్బనం పెంపొందించుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి సూచించారు. మండలంలోని ధర్మవరం రైతు సేవా కేంద్రం వద్ద ఆత్మ ప్రకాశం జిల్లా సౌజన్యంతో భూసారం పెంచుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ నిర్వహించారు. ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ, బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ పాలడుగు శేషారావు, అసిస్టెంట్ టెక్నాలజీ మేనేజర్ కోట రామిరెడ్డి, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ అశోక్, సర్పంచ్ చావల కళ్యాణి, విఎఎ శేషయ్య, ఎఇఒ కోటేశ్వరరావు, కార్యదర్శి నాగేశ్వరరావు, గూడాల పెద్దిరెడ్డి, చాగంటి సుధీర్ పాల్గొన్నారు.

ఇంకొల్లు : మండలంలోని గొల్లపాలెంలో ఆత్మ ఆధ్వర్యంలో జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ సిహెచ్ రమాదేవి రైతులకి శిక్షణ నిర్వహించారు. చౌడు భూముల్లో పచ్చిరొట్ట విత్తనాలు సాగు చేసుకుని చౌడు


మాట్లాడుతున్న కృషి శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి

భూములను బాగు చేసుకోవాలని తెలిపారు. వనరుల కేంద్రం ఎఒ ఎన్ సరళ, పర్చూరు ఎడిఎ జిబి ప్రవీణ ఈ ఏడాది పొగాకు సాగు చేయవద్దని, పొగాకుకు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న, జొన్న వేసుకోవాలని తెలిపారు. ఎఒ ఎన్ మేరమ్మ, ఎఇఒ భాష, ఆత్మ ఎటిఎం హరిక, పర్చూరు ఎఒ రాధా, విఎఎ ధీరజ్, అలెగ్జాండర్ పాల్గొ నారు.

గ్రామాల అభివృద్ధి ప్రణాళిక రూపొందించండి


శిక్షణలో మాట్లాడుతున్న ఎంపిడిఒ వి ప్రద్యుమ్న కుమార్

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని ఎంపిడిఒ వి ప్రద్యుమ్న కుమార్ తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో పంచాయతీల అభివృద్ధి సూచిక 2.0 వెర్షన్‌పై సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యదర్శులు, అధికారులకు శుక్రవారం శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పిఆర్ ఎఇ శ్రీనివాసరావు, హౌసింగ్ ఎఇ రమేష్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కారంచేడు : కొత్తగా ప్రవేశపెట్టబడుతున్న పంచాయతీ అభివృద్ధి ఇండెక్స్ శిక్షణ స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఒ నేతాజీ మాట్లాడారు. పిఎఐని సమర్థవంతంగా అమలు చేసేందుకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అభివృద్ధి పనులపై తయారు చేసిన నివేదికను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పొందుపరచాలని చెప్పారు.


మాట్లాడుతున్న కారంచేడు ఎంపిడిఒ నేతాజీ

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని ఈపూరు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న సమాచారం 112 కాల్ ద్వారా అందుకున్న ఎస్ఐ జానకి అమరవర్ధన్ తన సిబ్బందితో పేకాట శిబిరంపై దాడి చేశారు. పేకాట


జూదరులను అరెస్టు చేస్తున్న ఎస్ఐ

ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.2100 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తుల సమాచారం తెలిస్తే 112 కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు.



మానవత సేవా సంస్థ శాంతి ర్యాలీలో మారెళ్ల సుబ్బారావు

శాంతి ర్యాలీ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఒంగోలు నిర్మల్ నగర్ పార్కు నారాయణ పబ్లిక్ స్కూల్ నుంచి మంగమూరు డొంక బైపాస్ రోడ్డు మీదగా శాంతి ర్యాలీ ఉత్సాహంగా సాగింది. సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ 2004 ఆగస్టు 22న జంగారెడ్డిగూడెంలో మానవతా సేవా సంస్థ ప్రారంభించామని, నేడు 13 జిల్లాల్లో 136 శాఖలతో 85వేల మంది సభ్యులుగా చేరి ఉచిత సేవలు అందిస్తున్నామన్నారు. మరణించిన వారికి మార్చురీ బాక్సులు, అంతిమయాత్ర వాహనం తోపాటు పేదలకు మట్టి ఖర్చులకు ఆర్థికంగా సాయం చేస్తున్నామన్నారు. మొక్కలు నాటడం, ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలు, పేదలకు ఆర్థికంగా అండగా సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నారాయణ స్కూల్ కరస్పాండెంట్ కొల్లా సౌజన్య, మానవతా సేవాసంస్థ వైస్ చైర్మన్ మంగళగిరి నరసింహారావు, అధ్యక్షులు పథకమూరి శరభలింగాచారి, కోశాధికారి మద్దాల భోజిరెడ్డి, టుమటం రామిరెడ్డి, కె వెంకట్‌రెడ్డి, కోసూరి శ్రీదేవి, చిలుకూరి ఆదిలక్ష్మి, ఎస్ కనకదుర్గాదేవి, మోటుపల్లి వెంకటేశ్వర్లు (చౌదరి), కె వెంకట్‌రెడ్డి, తన్నీరు సురేష్, ఎం సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


సిఎం సహాయ నిధి చెక్కు అందజేస్తున్న దృశ్యం

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

సిఎం సహాయనిధి ద్వారా పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడానికి శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు కృషి చేస్తున్నట్లు ఎస్సీ మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ తెలిపారు. ఇసుకదర్శిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మార్టూరుకు చెందిన వెర్రిబోయిన లలిత శ్రీకి రూ.8 లక్షలు, యద్దనపూడి మండలం పూనూరుకు చెందిన బొబ్బేపల్లి అంజమ్మకు అత్యవసర చికిత్సకు మంజూరైన రూ.70 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో క్యాంప్ కార్యాలయ ప్రతినిధి వెంకట్, టిడిపి నాయకులు, పొగడదండ రవి పాల్గొన్నారు.


రైతులకు ఎరువులు పంపిణీ చేస్తున్న దృశ్యం

విడతలవారీగా ఎరువులు పంపిణీ

ప్రజాశక్తి - బాపట్ల

రసాయన ఎరువులు కోసం రైతులు ఇబ్బందులు పడకుండా అవసరం మేరకు విడతల వారీగా ఎరువులు సరఫరా చేయనున్నట్లు ఎడిఎ కె ధనరాజు తెలిపారు. మండలంలోని నందిరాజుతోట గ్రామ రైతుసేవా కేంద్రం వద్ద ఎరువుల పంపిణీలో ఆయన మాట్లాడారు. మూలపాలెం, పిన్నిబోయినవారి పాలెం, ఈతేరు, నందిరాజుతోట ఒక్కొక్క రైతు సేవా కేంద్రానికి 20 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. అప్పికట్ల పిఎసిఎస్, కంకటపాలెం రైతు సేవా కేంద్రం, జిడిసిఎంఎస్, మూలపాలెం, మరుప్రోలు వారిపాలెం, గుడిపూడి, పూండ్ల గ్రామాలకు 170 మెట్రిక్ టన్నుల యూరియా, 190 మెట్రిక్ టన్నుల డిఎపి దిగుమతి చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తాతా జయప్రకాష్ నారాయణ, టిడిపి పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, ఎఒ కె శారద, ఎఇఒ జివి శేషమ్మ, విఎఎ రత్న మహాలక్ష్మి పాల్గొన్నారు.

అశోక్‌బాబు వ్యాఖ్యలు అనైతికం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని చింతమోటులో గురువారం జరిగిన ఫ్లెక్సీల వివాదంలో వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు అధికారులను నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తున్నట్లు చేసిన ఆరోపణలు అనైతికమని తహశీల్దారు మేక శ్రీనివాసరావు అన్నారు. గ్రామంలో ఇరు పార్టీల మధ్య ఫ్లెక్సీ వివాదం నెలకొని పరిస్థితి అదుపు తప్పడంతో పోలీసు అధికారుల ప్రతిపాదనతో మేజిస్ట్రేట్‌గా తాను, ఎంపిడిఒ ఆ ప్రాంతానికి వెళ్లామని అన్నారు. పరిస్థితి విషమించి లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తడంతో పరిస్థితి అదుపులోకి తీసుకొచ్చేందుకు అక్కడ బిఎన్‌ఎస్‌ఎస్ యాక్ట్ 2013 సెక్షన్ 163 అమలు జరపాలని పోలీసులను ఆదేశించామని అన్నారు. ఆ ఆక్ట్ ప్రకారం ఎక్కడా గుమి గుడి ఉండటం గానీ, నలుగురు వ్యక్తులు కలిసి ఉండటం కానీ చేయకూడదన్నారు. మండలంలో ఎక్కడైనా పబ్లిక్ ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే విషయంలో ముందుగా సంబంధిత అధికారుల అనుమతి పొందాల్సి ఉందన్నారు. ఫ్లెక్సీలపై మరొకరి మనోభావాలు దెబ్బ తినే విధంగా ఫోటోలు ఏర్పాటు చేయరాదని, అలా చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చింతమొటు ఘటనలో అశోక్ బాబు అధికారులను పార్టీలకు తొత్తులుగా ఉన్నట్లు వ్యాఖ్యానించటం సరికాదన్నారు.

ప్రభుత్వం పునరాలోచించుకోవాలి

ప్రజాశక్తి - వేటపాలెం

అనర్హుల పేరిట పెన్షన్లు ఏరివేతకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పునరాలోచించాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా కోరారు. వైకల్యం రీ అసెస్మెంట్‌లో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు. వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని అన్నారు. ఫలితంగా అర్హులైన దివ్యాంగులు పెన్షన్లు కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా మెడికల్ బోర్డు జారీ చేసిన సదరం సర్టిఫికెట్లను రీ వెరిఫికేషన్ చేయాల్సివస్తే రాష్ట్ర మెడికల్ బోర్డు అథారిటీకి మాత్రమే అర్హత ఉంటుందని అన్నారు. వీటికి సంబంధించిన 54 జిఒ ఉందన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో అర్హులైన వికలాంగులకు అన్యాయం జరుగుతుందన్నారు. అనుభవం, అర్హత లేని వైద్యులతో సదరం సర్టిఫికెట్లు రీ అసెస్మెంట్ చేయించడం కరెక్ట్ కాదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో 95వేల పెన్షన్లు వివిధ కారణాలతో తొలగించారని అన్నారు. ఇప్పుడు కూడా సరైన విధానం లేకుండా 1.80లక్షల పెన్షన్లు తొలగిస్తున్నారని అన్నారు.

విద్యార్థులను పాఠశాలలో చేర్పించాలి

ప్రజాశక్తి - పర్చూరు

డ్రాప్ అవుట్ బాక్సులో ఉన్న విద్యార్థులను పాఠశాల్లో చేర్పించాలని డీఈఒ పురుషోత్తం తెలిపారు. స్థానిక రోటరీ భవన్లో చీరాల డివిజన్ హెచ్‌ఎంల సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశానికి డిప్యూటీ డిఇఒ గంగాధర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎంలకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ డ్రాప్ అవుట్ బాక్సులోని విద్యార్థుల తల్లి, దండ్రులతో మాట్లాడి వారిని ఈనెల 25లోపు పాఠశాల్లో చేర్పించాలని ఆదేశించారు. ఫార్మేటివ్ ఎస్సెస్మెంట్ వన్ విద్యార్థుల మార్కులను 25లోపు నమోదు చేయాలని చెప్పారు. 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు ఇన్స్పైర్ అవార్డులకు నామినేషన్లు ప్రతి తరగతికి ఒకటి చొప్పున 31లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రధానం చేసే బెస్ట్ టీచర్ అవార్డులకు ఆసక్తి కలిగిన ఉపాధ్యాయులు నామినేషన్లు 24లోపు తమ కార్యాలయానికి పంపించాలని కోరారు. అన్ని పాఠశాలలు యూడైస్ నందు ప్రొఫైల్ ఫెసిలిటీస్ పూర్తి చేయాలని కోరారు. మంచి ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని చెప్పారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.

వినాయక చవితి విగ్రహాలకు అనుమతి పొందాలి

ప్రజాశక్తి - రేపల్లె

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తీసుకోవాలని డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. విగ్రహ ఏర్పాటు చేసేవారి వివరాలు పోలీసు స్టేషన్‌లో ఇవ్వాలనిసూచించారు. కార్యక్రమంలో సీఐ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : వినాయక చవితి పండుగ సందర్భంగా పబ్లిక్ ప్రదేశాల్లో మండపాలు, పందిళ్లు ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులు పొందాలని ఎస్ఐ ఎం శివయ్య సూచించారు.

గ్రానైట్ క్వారీ ప్రమాదంపై విచారణ జరపాలి

ప్రజాశక్తి - బల్లికురవ



మాట్లాడుతున్న తంగిరాల వెంకటేశ్వర్లు

మండలంలో గ్రానైట్ క్వారీల్లో, మెటల్ క్వారీల్లో జరుగుతున్న ప్రమాదాల్లో వరుసగా కార్మికులు మృతి చెందుతున్న ఘటనలపై లోతైన విచారణ జరపాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. స్థానిక తహశీల్దారుకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈనెల 3న ఎస్‌కె గ్రానైట్ క్వారీలో జరిగిన ప్రమాదంలో ఆరుగురు మరణించినట్లు ప్రకటించినప్పటికీ అంతకంటే ఎక్కువ స్థాయిలోనే మృతి చెందారని గ్రానైట్ పరిసర ప్రాంతాల్లో చర్చ జరుగుతుందని అన్నారు. కేవలం గ్రానైట్ క్వారీని మూసివేత నుండి కాపాడటం కోసమే మృతుల వివరాలు దాస్తున్నారనేది చర్చగా నడుస్తుందని అన్నారు. పొట్ట చేత పట్టుకొని బ్రతుకుతెరువు కోసం ఎక్కడెక్కడి నుండో వచ్చిన వలస కార్మికులు ఈ ప్రాంతంలోని గ్రానైట్, మెటల్ క్వారీల్లో ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. కొంతమంది యజమానులకు సంపద సృష్టిస్తూ తమ ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాల్లో యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి ప్రధాన కారణమని, తగిన భద్రతా చర్యలు తీసుకోక పోవడం వల్లనే మరణాలు జరుగుతున్నాయని అన్నారు. సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు, ఎం వీరనారాయణ, వీరయ్య, రమణయ్య, ఎంవి ఫౌండేషన్ కన్వీనర్ హరిహరరెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఎంఇఒ ఆకస్మిక తనిఖీ



పాఠశాల తనిఖీ చేస్తున్న ఎంఇఒ వస్త్రం నాయక్

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మండలంలోని బొబ్బేపల్లి ఎస్సీ కాలనీ పాఠశాల్లో ఒక్కరే ఉపాధ్యాయురాలు ఉండగా అసలు లేకపోవడంతో పరిశీలనకు వెళ్లిన ఎంఇఒ ఎంసిహెచ్ వస్త్రం నాయక్ విస్తుపోయారు. రిజిస్టర్ తీసి హాజరు పరిశీలించగా ముగ్గురు విద్యార్థులు మాత్రమే రికార్డులో ఉన్నట్లు గుర్తించారు. పాఠశాల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం తీసుకోవాలని ఉపాధ్యాయురాలు రమాదేవికి సూచించారు. అనంతరం గ్రామంలోని తూర్పు ఎస్సీ కాలనీ ఎల్‌ఈ పాఠశాల సందర్శించారు. పాఠశాల పూర్తిగా శిథిలవస్థకు చేరడాన్ని గమనించిన ఆయన సమగ్ర శిక్ష ఇంజనీరింగ్ విభాగానికి సమాచారం అందించాలని సూచించారు. మరమ్మత్తులు పూర్తయ్యే దాకా శిథిలావస్థకు చేరిన గదుల్లో క్లాసులు నిర్వహించవద్దని సూచించారు. సిఆర్పి రమేష్ పాల్గొన్నారు.

యద్దనపూడి : మండలంలోని జాగర్లమూడి ఎయిడెడ్ ఉన్నత పాఠశాలను ఎంఇఒ పుల్లెల సుబ్రహ్మణ్యేశ్వరరావు శుక్రవారం సందర్శించారు. 10 వ తరగతి విద్యార్థుల పరీక్షా ఫలితాలు నమోదు చేసిన ఎసెస్మెంట్ పుస్తకాలు పరిశీలించారు. విద్యార్థులకు ఏఏ అంశాల్లో ప్రత్యేక బోధన అవసరమనే విషయం గమనించి ఆ విధంగా విద్యార్థులకు సహకారం అందించాలన్నారు. 10వ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు ఇప్పటినుంచే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బెల్లం శ్రీనివాసరావు ఉన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న ఎంఇఒ సుబ్రహ్మణ్యేశ్వరరావు

గుంటూరులో ఐఎల్‌ఎ రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి - రేపల్లె



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఐఎల్‌ఎ ప్రతినిధులు

ఈనెల 30, 31తేదీల్లో గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర సదస్సు జరుగుతుందని సీనియర్ న్యాయవాది, మాజీ ఎజిపి దారం సాంబశివరావు, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మెండు వెంకట సుబ్బారావు తెలిపారు. స్థానిక న్యాయస్థానం ప్రాంగణంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులతో కలిసి గోడపత్రికలు ఆవిష్కరించారు. భారత రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థను, మానవ హక్కులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత న్యాయవాదులపై ఉందన్నారు. న్యాయవాదుల సంక్షేమం కోసం ఐఎల్‌ఎ చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. అట్టడుగు వర్గాలకు న్యాయం అందించడానికి, న్యాయవ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేయాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. సదస్సుకు రాజ్యాంగ నిపుణులు, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు, న్యాయమూర్తులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు దోవా రమేష్ రాంజీ, దాసరి శ్రీవల్లి, కట్టుపల్లి మేరీ, కర్ర ప్రతాప్, జమీర్, మునిపల్లి సుబ్బయ్య, పి నాగాంజనేయులు, రేవు నాగరాజు, పమిడిపాటి భూషణం, ఒడుగు రాంబాబు, బడుగు ఫణికుమార్, క్రాంతి పాల్గొన్నారు.

రీ సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - రేపల్లె



అవగాహన కలిగిస్తున్న ఆర్డీఒ రామలక్ష్మి

ఫేస్ త్రి రీ సర్వేపై గ్రామ స్థాయిలో ప్రజలు, రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆర్‌డిఒ ఎన్ రామలక్ష్మి, తహశీల్దారు మోర్ల శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. స్థానిక తహశీ ల్దారు కార్యాలయంలో రేపల్లె, నిజాంపట్నం మండలాల రీ సర్వేపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. మండలానికి ఒక గ్రామం చొప్పున రీ సర్వే చేసేందుకు దిశానిర్దేశం చేశారు. గ్రామంలో నివాసం ఉంటున్న వారితోపాటు పక్క ఊర్లు, జిల్లాలు, రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ఉంటున్న వారికి సైతం నోటీసులు నేరుగాగానీ, వాట్సాప్ ద్వారాగానీ అందజేసి తగిన రసీదు పొందాలని అన్నా రు. రీ సర్వే చేసే గ్రామంలో విస్తీర్ణాన్ని బట్టి 4 నుంచి 5 బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు నిరంజన్ బాబు, ఆర్ఐ రాంబాబు పాల్గొన్నారు.



జాబ్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎంపిడిఓ శివ నారాయణ

యానాదులకు జాబ్ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి - చీరాల

కలెక్టర్ వెంకట మురళి ఆదేశాల మేరకు మండలంలోని తోటవారిపాలెంలోని రామయ్య కాలనీలో నివసిస్తున్న యానాదులకు ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు ఎంపిడిఓ శివ నారాయణ శుక్రవారం పంపిణీ చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా లభించే అవకాశాలు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలు మెరుగుపర్చడం, నిరుద్యోగ సమస్య తగ్గించడం లక్ష్యమని అన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి పనుల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ రాము, ఎపిఒ దాసు, టిఎ జయకుమార్, ఎఫ్ఎ సుజాత, పంచాయతీ కార్యదర్శులు భారతి, పావని పాల్గొన్నారు.



స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేస్తున్న ఎంఈఓ దేవరాజ్

స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

గుంటూరుకు చెందిన భవాని ఎలక్ట్రికల్స్, కాంట్రాక్టర్స్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నల్లూరి నాగేశ్వరరావు, ఉత్తమ ఉపాధ్యాయ జిల్లా అవార్డు గ్రహీత, విశ్రాంత ఉపాధ్యాయులు లక్ష్మీ కాతారావు ఆధ్వర్యంలో వెల్లటూరు, భట్టిప్రోలు పాఠశాలల్లోని విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ ఎంఇఒ నీలం దేవరాజ్ చేతుల మీదగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మానవతా దృక్పథంతో విద్యార్థులకు స్టీల్ బాటిళ్లను అందజేయడం అభినందనీయమన్నారు. పర్యావరణ పరిరక్షణకై ప్లాస్టిక్ వినియోగం నిషేధించాలనే దృక్పథంతో ఈ బాటిళ్ళను పంపిణీ చేస్తున్నట్లు దాత నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం కె అరుణ్ కుమారి, హెచ్‌ఎం వి సురేష్ కుమార్, ఓ రోజా రమణి, జెపి పున్నయ్య, ఆల్తాఫ్ హుస్సేన్ పాల్గొన్నారు.



పంపుషెడ్ మోటర్లు పరిశీలిస్తున్న కమిషనర్ రఘునాథరెడ్డి

పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలో పారిశుధ్యం మెరుగుదలపై అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి హెచ్చరించారు. పట్టణంలోని విజయలక్ష్మి పురం, చెంగల్రాయుడు తోట, రాజీవ్ గాంధీ కాలనీల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. మూర్తి రక్షణ నగర్ వద్ద పట్టణానికి త్రాగునీరు అందించే చెరువును సందర్శించారు. త్రాగునీటి సరఫరాకు రాబోయే రోజుల్లో ఎటువంటి ఇబ్బంది లేదని ఇంజనీరింగ్ సిబ్బంది వివరించారు. ప్లాంటులోని మోటార్ల పనితీరు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఫిల్టర్ బెడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపర్చాలని, ప్లాంటులో నీటి పరీక్షలు నిర్వహించాలన్నారు. మోటార్ల పనితీరుపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 9వ వార్డు చిల్లర గొల్లపాలెం వద్ద ఏర్పడిన త్రాగునీటి పైపులైను లేకేజీని పరిశీలించి వెంటనే సరి చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. 3వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీ చెరువు నందు మోటార్ల ద్వారా మురుగునీటి తరలింపు పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా నీటి తరలింపు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాల అన్నారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్, సిహెచ్ కరుణ ఉన్నారు.

జిల్లాలో సమృద్ధిగా ఎరువులు: కలెక్టర్

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో సమృద్ధిగా ఎరువులు, పురుగు మం దులు ఉన్నాయని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. ఎరువులు, పురుగు మందుల విక్రయాలపై వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెం నాయుడు, ఏపీ చీఫ్ సెక్రటరీ విజయానంద్ కలిసి అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. ఎరువుల కత్రిమ కొరత లేకుండా చూడాలని, అక్రమ నిల్వలు, అక్రమ విక్రయాలు అరికట్టాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసు కోవాలని కలెక్టర్లకు సూచించారు. జిల్లా నుంచి కలెక్టర్ హాజరయ్యారు. తదుపరి జిల్లాలోని అధి కారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. రుతుపవనాలు ముందుగా రావడం, విస్తారంగా వర్షాలు కురిసి కృష్ణా నది వరద ప్రభావంతో పంటల సాగు విస్తీర్ణం పెరిగిందని మంత్రి, సిఎస్‌లకు కలెక్టర్ వెంకట మురళి వివరించారు. రైతులకు యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. కృత్రిమ కొరత సృష్టిం చడానికి వ్యాపారులు ప్రయత్నిస్తే చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.

'స్త్రీ శక్తి'తో మహిళల్లో సంతోషం

- త్వరలో స్మార్ట్ కార్డులు..
- ఆర్టీసీ ఎండీ తిరుమలరావు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్రంలో స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం సజావుగా సాగుతుందని, మహిళలు సంతోషంగా ఉన్నారని ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ ద్వారకా తిరుమలరావు అన్నారు.గురువారం బాపట్ల ఆర్టీసీ డిపో, గ్యారేజి సందర్శన కోసంవచ్చిన ఆర్టీసీ ఎండి బస్టాండ్ పరిసరాలను, సౌకర్యాలను అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మామూలుగా గతంలో బస్సుల్లో పురుషులు, మహిళల నిష్పత్తి 60 మంది పురుషులు ఉంటే 40 మంది మహిళలుగా ఉందన్నారు. ఈ పథకం అమలు తరువాత ఈ నిష్పత్తి



ఆర్టీసీ డిపోలో పరిశీలిస్తున్న ఎండీ తిరుమలరావు

తారుమారైందన్నారు. బాపట్ల జిల్లా వరకు ఉచిత బస్సు ప్రయాణ వివరాలు చూస్తే మహిళలు 65 శాతం, పురుషులు 35 శాతంగా నిష్పత్తి ఉందన్నారు. అంటే బస్సుల్లో 35 శాతం టిక్కెట్ల ద్వారానే ఆర్‌టిసికి ఆదాయం వస్తుందన్నారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం త్వరలో స్మార్ట్ కార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు నెలకు సరాసరిన రూ.1500 వరకు ఆదా అవుతుందన్నారు. బాపట్ల ఆర్టీసీ డిపో సందర్శనకు వచ్చిన ఆర్‌టిసి ఎండి ద్వారకా తిరుమలరావుకు జిల్లా ఎస్‌పి తుషార్‌డూడి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి డి సామ్రాజ్యం, బాపట్ల ఇంచార్జి డిపో మేనేజర్ శ్యామల, బాపట్ల డియస్పి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.